# MyCARE

నాతోపాటు, మార్గంలోని ప్రతి అడుగులో



**“టైప్ 1 డయాబిటీస్**
**ఉన్న ప్రజలలో ఇన్సులిన్ గురించి మరింత తెలుసుకుందాం.”**


USV

మీరు ఆహారం తీసుకున్నప్పుడు, దానిలోని కార్బోహైడ్రేట్ గ్లూకోజ్‌గా మారుతుంది మరియు **అది రక్తప్రవాహంలోకి విడుదల చెయ్యబడుతుంది.**




మీ రక్తపు చక్కెర స్థాయిలు పెరిగినప్పుడు,


**ప్యాంక్రియాస్ (క్లోమ గ్రంధి) ఇన్సులిన్ అని పిలవబడే ఒక హార్మోన్‌ని విడుదల చేస్తుంది.**



ఇన్సులిన్ **రక్తప్రవాహం నుండి శరీర కణాలలోకి** చక్కెర (గ్లూకోజ్)ని పంపేందుకు తోడ్పడుతుంది, ఇక్కడ గ్లూకోజ్ ఎనర్జీగా వాడబడుతుంది.



**టైప్ 1 డయాబిటీస్‌లో**, ఆటోఇమ్యూన్ ప్రతిక్రియ కారణంగా, **శరీరపు ఇమ్యూన్ సిస్టం (రోగనిరోధక వ్యవస్థ) ఇన్సులిన్‌ని ఉత్పత్తి చేసే తన స్వంత కణాలపై దాడి చేస్తుంది.** శరీరం చాలా తక్కువ ఇన్సులిన్‌ని ఉత్పత్తి చేస్తుంది లేదా అసలు చెయ్యదు, ఇందువల్ల, రక్త ప్రవాహంలో అధికంగా చక్కెర ఉండిపోతుంది.




**టైప్ 1 డయాబిటీస్** మొదట్లో **ఇన్సులిన్ డిపెండెంట్** లేదా **జూవెనైల్ డయాబిటీస్** అని పిలవబడేది, ఎందుకంటే, చిన్నతనంలోను, కౌమార దశలోను లేదా యువకులలోను రోగనిర్ధారణ చేయబడేది. కాకపోతే, ఇది ఏ వయస్సులోనైనా రావచ్చు.


అందుచేతనే, టైప్ 1 డయాబిటీస్ ఉన్న ప్రజలకి, వారి రక్తపు చక్కెరను సాధారణ రేంజ్‌లో ఉంచేందుకై, **రోజువారీగా ఎక్స్‌టర్నల్ (బాహ్య) ఇన్సులిన్ ఇవ్వవలసి ఉంటుంది.**




**ఎక్స్‌టర్నల్ (బాహ్య) ఇన్సులిన్** థెరపీ,
మీ శరీరం సాధారణంగా ఉత్పత్తి చేసే
**ఇన్సులిన్‌కి ప్రత్యామ్నాయంగా పనిచేస్తుంది.**



**ఇవాళ ఎన్నో రకాల ఇన్సులిన్‌లు లభ్యమౌతున్నాయి.** మీకు కావలసిన ఇన్సులిన్, దాని తరచుదనం అనేవి మీ జీవన సరళిని మరియు రక్తపు చక్కెర స్థాయిలను బట్టి, మీ డాక్టరు నిర్ణయిస్తారు.




పైన చూపించిన చిత్రం నిదర్శనాపూర్వక ఉద్దేశానికి మాత్రమే.



“గుర్తుంచుకోండి, **ఇన్సులిన్ సురక్షితమైన మరియు విశ్వసనీయమైన నేస్తం.** ఇది మీరు సంతోషంగా, దీర్ఘకాలపు, ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడిపేందుకు తోడ్పడుతుంది.”



"టైప్ 1 డయాబిటీస్ ఉన్న ప్రజలకి **ఇన్సులిన్ జీవిత సంరక్షకం** మరియు మీరు **మీకు చికిత్స చేస్తున్న డాక్టరుకి తెలియజెప్పకుండా ఎప్పుడూ ఇన్సులిన్‌ని మానెయ్యకూడదు.**"

# MyCARE

నాతోపాటు, మార్గంలోని ప్రతి అడుగులో

## రెఫరెన్స్


1. వాట్ ఈజ్ డయాబిటీస్. సిడిసి (2021) https://www.cdc.gov/diabetes/basics/diabetes.html#:~:text=Diabetes%20is%20a%20chronic%20(long,your%20pancreas%20to%20release%20Insulin. నుండి రిట్రీవ్ చేసిన తేదీ 6 జూలై 2022.

2. అబౌట్ డయాబిటీస్. ఇంటర్నేషనల్ డయాబిటీస్ ఫెడరేషన్ (ఐడిఎఫ్). https://www.idf.org/aboutdiabetes/type-1-diabetes.html నుండి రిట్రీవ్ చేసిన తేదీ 7 జూలై 2022.



**Disclaimer:**
"The guide/presentation/content/literature is for general information, guidance and educational purposes only and is not complete or exhaustive. The guide/ presentation/content/literature is not intended or implied to replace or substitute any current practice and or advice/guidance/diet provided by healthcare professionals. This guide/presentation/content/literature does not constitute any treatment/therapy/medication/diet/opinions for any patients who are on diabetes medication, the patients are required to prior consult their healthcare professional before acting on any change on treatment/therapy/ medication/diet and or opions. USV Private Limited makes no representations as to accuracy, completeness, correctness, suitability or validity of any information contained in this guide/presentation/content/literature and will not be liable for any losses, injuries or damages arising from its use."


ప్రజాహితం కోరి జారీ చేస్తున్నవారు USV